అభివృద్ధికి దూరంగా చిక్కుడువానిపల్లి

- రోడ్డు సౌకర్యం లేక గ్రామస్తుల తిప్పలు
- మూతపడిన పాఠశాలలోనే గ్రామ పంచాయతీ, అంగన్‌వాడీ కార్యాలయాలు
- సమస్యలు పరిష్కరించాలని విజ్ఞప్తి


అధ్వానంగా చిక్కుడువానిపల్లి - అనంతారం రోడ్డు


మూతపడిన ప్రభుత్వ పాఠశాల

ఇల్లంతకుంట: మండలకేంద్రానికి దూరంగా చుట్టూ గుట్టల మధ్య రవాణా సౌకర్యం లేని చిక్కుడువానిపల్లిని ఆరేళ్ల క్రితం గ్రామ పంచాయతీగా ఏర్పాటు చేశారు. గ్రామానికి రవాణా సౌకర్యంతోపాటు పలు సమస్యలతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. అనంతారం సమీపంలోని బీటీరోడ్డు నుంచి 2002లో పనికి ఆహార పథకం కింద రెండున్నర కిలోమీటర్ల మట్టి ఫార్మేషన్ రోడ్డును రూ.3లక్షలతో ఏర్పాటు చేశారు. అప్పటినుంచి ఆరోడ్డును నాయకులు పట్టించుకోలేదు. రోడ్డంతా బురదమయంగా మారి కాలినడకన వెళ్లలేని పరిస్థితి నెలకొంది.ద్విచక్రవాహనదారులు కూడా గుంతలరోడ్డులపై నుంచి వెళ్లేందుకు ఇబ్బంది పడుతున్నారు. అత్యవసర సమయంలో అంబులెన్స్ కూడా గ్రామంలోకి వెళ్లలేని పరిస్థితి. గ్రామం చుట్టూ ఎటు వెళ్లాలన్న రోడ్డు సౌకర్యం లేదు. గ్రామంలోని రైతులు ఉదయం సైకిళ్లపై రాజీపేట వరకు వెళ్లి పాలు పోసి రావాల్సి వస్తోందని వాపోతున్నారు. ఇప్పటివరకు గ్రామ పంచాయతీ భవనం లేదు. ఏదైనా సమావేశాలు నిర్వహించేందుకు ఇక్కట్లు పడుతున్నారు. గ్రామంలోని కొంతమంది పిల్లలు తంగళ్లపల్లిలోని ప్రైవేట్ పాఠశాలకు వెళ్తుండగా మూతపడ్డ ప్రభుత్వ పాఠశాలలోనే గ్రామపంచాయతీ కార్యాలయం, మరో గదిలో అంగన్‌వాడీ కేంద్రాన్ని కొనసాగిస్తున్నారు. ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, కేంద్రమంత్రి చొరవ చూపి చిక్కుడువానిపల్లె గ్రామానికి రోడ్డు సౌకర్యం కల్పించి సమస్యలను పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు.

రోడ్డు సౌకర్యం కల్పించాలి



గ్రామానికి రోడ్డు సౌకర్యం కల్పించాలి. ఇప్పటివరకు గ్రామ పంచాయతీ భవనం లేదు. వెంటనే జీపీ భవనాన్ని నిర్మించాలి. రోడ్డు సౌకర్యం లేక పోవడంతో కాలినడకన రెండు కిలోమీటర్లు మేరకు వెళ్లి బస్సులకోసం నిరీక్షించాల్సి వస్తోంది. మూతపడ్డ పాఠశాల తిరిగి తెరిపించాలి.

– సత్యం చిక్కుడువానిపల్లి



ఎల్లారెడ్డిపేట: మండలంలోని రాచర్ల బొప్పాపూర్‌లో నెలరోజులుగా పైపులు లీకై తాగునీరు వృథాగా వెళ్తున్నా అధికారులు పట్టించుకోవడం లేదు. గ్రామంలోని నాగుల ఖుంగ్లా వద్ద ప్రధాన రహదారి వెంట నీరంతా వృథాగా పోతోంది. గ్రామస్తులు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోవడం లేదు. వెంటనే మరమ్మతు చేపట్టి తాగునీరు వృథా కాకుండా చూడాలని వారు కోరుతున్నారు.

సమస్య పరిష్కారానికి సంప్రదించాల్సిన అధికారి: సంతోష్
కార్యదర్శి, రాచర్లబొప్పాపూర్ సెల్: 9949431891

వాట్సాప్ చేయండి..
మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సాప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటినుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్లు: 9440243048, 9705346626

క్లుప్తంగా

నేడు ఉమ్మడి జిల్లాస్థాయి వాలీబాల్ పోటీలు

బోయినపల్లి: ఎస్జీఎఫ్ అండర్- 17 ఉమ్మడి జిల్లాస్థాయి వాలీబాల్ పోటీలను కొదురుపాక హైస్కూల్ మైదానంలో ఆదివారం నిర్వహిస్తున్నట్లు ఎస్జీఎఫ్ కార్యదర్శి నర్ర శ్రీనివాస్ రెడ్డి శనివారం తెలిపారు. బాలురు, బాలికల విభాగంలో పోటీలు జరుగుతాయని పేర్కొన్నారు. వాలీబాల్ పోటీల్లో ప్రతిభచూపిన క్రీడాకారులను ఉమ్మడి కరీంనగర్ జిల్లా టీంకు ఎంపిక చేయనున్నట్లు పేర్కొన్నారు.

ఇందిరమ్మ లబ్ధిదారులకు ధరలు తగ్గించాలి



సిరిసిల్లటౌన్: ఇందిరమ్మ ఇళ్లకు కావాల్సిన ముడిసరుకుల పెరుగుదల మోపుతున్న భారాన్ని ప్రభుత్వం తగ్గించాలని ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి కడారి రాములు కోరారు. శనివారం పట్టణంలోని కార్మిక భవనంలో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. ఇందిరమ్మ ఇళ్లకు ఇసుక, మొరం, కంకర, ఇతర సామగ్రి అందక ఇబ్బంది పడుతున్నారన్నారు. రూ.5 లక్షలతో ఇంటి నిర్మాణం చేయలేని పరిస్థితి వచ్చిందని, కాంగ్రెస్ పెద్దలు, కలెక్టర్, ఆర్డీవో, తహసీల్దార్ ఈ విషయమై తక్షణమే స్పందించి ఇసుక, మొరంకు అనుమతులిచ్చి ధరలు పెరగకుండా చూడాలని కోరారు. సమావేశంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు అజ్జ వేణు, శ్రీరాముల నర్సయ్య, చేరాల రవి, పెంట అంజిబాబు తదితరులు పాల్గొన్నారు.

కార్యవర్గం ఎన్నిక



ముస్తాబాద్: ముస్తాబాద్‌లోని శివాలయం అభివృద్ధి కమిటీ చైర్మన్‌గా కొండ యాదగిరిగౌడ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. వైస్ చైర్మన్లుగా బండి శ్రీనివాస్, ఎ.శేఖర్, ప్రధాన కార్యదర్శిగా గందె రామలింగం, కోశాధికారిగా చంద విజయ్‌కుమార్, కార్యదర్శిగా ఉప్పుల చంద్రం, సహాయ కార్యదర్శిగా పార్వతి రాజు, ప్రచార కార్యదర్శిగా గందె సత్యం ఎన్నికయ్యారు. గౌరవ సలహాదారులుగా గందె రమేశ్, గందె లక్ష్మయ్య, కార్యవర్గ సభ్యులుగా బత్తుల వెంకటేశ్వర్లు, దండబోయిన శ్రీను, శెట్టి దేవరాజు, బొంగోని రాజం, శీల తిరుపతి, ఇరుకుల రాజు, నవీన్, దేవేందర్, మల్లేశం, డి.రమేశ్, కోయ రమేశ్, మెంగని రంగ రత్నం, బండి ఎల్లం, గందె శ్రీనివాస్, కృష్ణమూర్తి, బాలరాజు, సుదర్శన్, తడుక బాలకిషన్, మెంగని లింగం, వేముల రాజేశం, శ్రీనివాస్ ఎన్నికయ్యారు.

ఓటమి భయంతోనే డ్రామాలు


మాట్లాడుతున్న బీఆర్‌ఎస్ నాయకులు

రుద్రంగి: స్థానిక సంస్థల ఎన్నికల్లో ఓటమి భయంతోనే కాంగ్రెస్ కోర్టులో కేసులు వేస్తూ, చట్టబద్ధతతో కాకుండా ఇష్టం వచ్చినట్లు బీసీ రిజర్వేషన్లు కల్పించి డ్రామాలు చేస్తున్నారని బీఆర్‌ఎస్ నాయకులు ఆరోపించారు. శనివారం వారు మండలకేంద్రంలో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. కార్యక్రమంలో సెస్ డైరెక్టర్ ఆకుల గంగారాం, బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు దెగావత్ తిరుపతి, గ్రామశాఖధ్యక్షుడు దయ్యాల కమలాకర్, నాయకులు మాడిశెట్టి ఆనంధం, గంగం మహేశ్, మంచె రాజేశం, కంటె రెడ్డి, కొండయ్య, తదితరులున్నారు.

కొనుగోలు కేంద్రాన్ని ప్యాక్స్‌కు కేటాయించొద్దు

వీర్నపల్లి: మండలంలోని కంచర్లలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్యాక్స్‌కు కేటాయించొద్దని మహిళా సంఘాల అధ్యక్షురాలు విజయ కోరారు. శనివారం గ్రామంలో నిరసన తెలిపి మాట్లాడారు. ప్యాక్స్ ద్వారా కొనుగోలు కేంద్రానికి గన్నీ సంచులు పంపించడం సరికాదన్నారు. మహిళా సంఘాల సభ్యులు ఆర్థికంగా ఎదగాలనే ఉద్దేశంతో ప్యాక్స్ నుంచి మహిళాసంఘాల ఐకేపీకి అప్పగించారన్నారు. అధికారులు స్పందించి మహిళా సంఘాలకే ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని అప్పగించాలన్నారు. మహిళా సంఘాల సభ్యులు దండుగుల నర్సవ్వ, పద్మ, సామల్ల నిర్మల, పులి వరలక్ష్మీ, కడరీ మణెమ్మ, కొమ్ము కవిత, రజిత, నాగరాణి,రైతులు బోదాసు ఎల్లయ్య ఉన్నారు.

స్వగ్రామానికి చేరిన మృతదేహం



గంభీరావుపేట: గల్ఫ్‌లో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన గంభీరావుపేట మండలం ముస్తఫానగర్‌కు చెందిన దోమకొండ శ్రీకాంత్ యాదవ్(25) మృతదేహం శనివారం స్వగ్రామానికి చేరింది. ఐదు నెలల క్రితం ఉపాధి నిమిత్తం గల్ఫ్ వెళ్లిన శ్రీకాంత్ నాలుగు రోజుల క్రితం జరిగిన రోడ్డు ప్రమాదంలో చనిపోయాడు. శనివారం మృతదేహం రావడంతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

రాష్ట్ర ప్రజలకు బాకీ పడింది బీఆర్‌ఎస్సే

- కాంగ్రెస్ సిరిసిల్ల ఇన్‌చార్జి కేకే మహేందర్ రెడ్డి


మాట్లాడుతున్న కేకే మహేందర్‌రెడ్డి

సిరిసిల్లటౌన్: పదేళ్ల బీఆర్‌ఎస్ అధికారంలో ఉండి సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు అమలుచేయక రాష్ట్ర ప్రజలకు బాకీ పడింది బీఆర్‌ఎస్ అని సిరిసిల్ల కాంగ్రెస్ ఇన్‌చార్జి కేకే.మహేందర్‌రెడ్డి అన్నారు. శనివారం పట్టణంలోని ఆయన నివాసంలో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. ఇప్పుడు రాజకీయంగా మళ్లీ ఉనికిని కాపాడుకోవాలన్న తపనతో కల్వకుంట కుటుంబం, బాకీ కార్డుల విడుదల పేరుతో డ్రామాలు ఆడుతుందన్నారు. 20 నెలల రేవంత్ రెడ్డి పాలనలో సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు గడపగడపకూ అందుతున్నాయన్నారు. కేటీఆర్ తన అనుచరులతో సిరిసిల్లలో సహజ వనరులను కొల్లగొట్టి అవినీతి, అక్రమాలకు పాల్పడ్డారన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్‌ఎస్‌కు ప్రజలు బుద్ధి చెప్తారన్నారు. రాష్ట్రంలో దోపిడీదారులు, దగాకోరులకు స్థానం లేదని స్పష్టం చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణాధ్యక్షుడు చొప్పదండి ప్రకాశ్, ఎస్సీసెల్ జిల్లా అధ్యక్షుడు బాలరాజు, నాయకులు రాగుల జగన్, ప్రభాకర్, లక్ష్మీనర్సయ్య, రాము, శ్రీకాంత్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాల్లోనే మద్దతు ధర


ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న చైర్‌పర్సన్ తలారి రాణి


గంభీరావుపేట : గోరింటాలలో కొనుగోలు కేంద్రం ప్రారంభిస్తున్న నాయకులు

ముస్తాబాద్: ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే రైతులకు మద్దతు ధర లభిస్తుందని ఏఎంసీ చైర్‌పర్సన్ తలారి రాణి అన్నారు. మండలంలోని సేవాలాల్‌తండా, గన్నెవారిపల్లెలో ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాలను శనివారం ప్రారంభించారు. రాణి మాట్లాడుతూ రైతులు తమ ధాన్యాన్ని దళారులకు విక్రయించి మోసపోవద్దన్నారు. ఆరుగాలం శ్రమించి పండించిన పంటలకు ప్రభుత్వం మద్దతు ధర ఇస్తుందన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు ఈసరి కృష్ణ, కట్ట బాపురావు, డైరెక్టర్ ముణ్యానాయక్, నాయకులు గన్నె నర్సింలు, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

గంభీరావుపేట: మండలంలోని గోరింటాల, కొత్తపల్లి ఎల్లారెడ్డిపేట మండలం కిషందాస్‌పేట, కోరుట్లపేట గ్రామాల్లో సింగిల్‌విండో ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించాలన్నారు. కార్యక్రమంలో డీసీఎస్‌వో చంద్ర ప్రకాశ్, డీసీవో రామకృష్ణ, ఏఎంసీ చైర్మన్లు కోమిరిశెట్టి విజయ, సబేరా బేగం, సంఘం చైర్మన్ గుండారాపు కృష్ణారెడ్డి, వైస్ చైర్మన్ జంగిటి సత్తయ్య, దొమ్మటి నర్సయ్య, నేవూరి వెంకట నరసింహారెడ్డి, తిరుపతి, అంజిరెడ్డి, బాల్ రెడ్డి, లక్ష్మణ్, రామానుజాగౌడ్, గంధ్ర ప్రభాకర్ రావు, గుండాడి రాం రెడ్డి, గంట లక్ష్మి, షేక్ గౌస్, తదితరులు పాల్గొన్నారు.

'ప్రధాని మోదీని విమర్శిస్తే సహించం'


మాట్లాడుతున్న బీజేపీ నాయకులు

రుద్రంగి: బీజేపీపై, ప్రధాన మంత్రి నరేంద్ర మోదీని విమర్శిస్తే సహించేది లేదని బీజేపీ మండల నాయకులు హెచ్చరించారు. శనివారం మండలకేంద్రంలో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. కాంగ్రెస్ నాయకులు బీజేపీ, ప్రధాని మోదీపై చేసిన వ్యాఖ్యలను ఖండిస్తున్నామన్నారు. బీజేపీ మండలాధ్యక్షుడు కర్లవత్తుల వేణు మాట్లాడుతూ పార్టీని, ప్రధానిమోదీని విమర్శించే స్థాయి కాంగ్రెస్ నాయకులకు లేదని అన్నారు. ఎన్నికల్లో ఓడిపోతామనే భయంతో బీసీ రిజర్వేషన్లను అడ్డుపెట్టుకొని ప్రభుత్వం ఎన్నికలు నిర్వహించడం లేదన్నారు. 42 శాతం రిజర్వేషన్లు రావని తెలిసికూడా కాంగ్రెస్ కాలయాపన చేస్తూ ఎన్నికలు నిర్వహించడం లేదని ఆరోపించారు. బీజేపీ మండల ఉపాధ్యక్షుడు గండి శ్రీనివాస్, ట్రెజరర్ బాలకృష్ణ రావు, ప్రధాన కార్యదర్శి మల్యాల శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు మొగుళ్ల శ్రీహరి, కార్యదర్శి లావుడ్య శ్రీనివాస్, మాజీ మండల అధ్యక్షుడు అల్లూరి అశోక్ రెడ్డి, మాజీ మండల ఉపాధ్యక్షులు గడ్డం గణేశ్, మోతె నితిన్, అక్కినపల్లి నరసింహారావు, లావుడ్య మహిపాల్, తదితరులు ఉన్నారు.

క్షేత్రస్థాయి పర్యటనకు విద్యార్థులు



వేములవాడ అర్బన్ : పురాతన కట్టడాలు చరిత్రకు సజీవ సాక్ష్యాలని వేములవాడ మున్సిపాలిటీ పరిధి న్యూ అర్బన్ కాలనీ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు విక్రుర్తి లక్ష్మీనారాయణ అన్నారు. ప్రపంచ బాలికా దినోత్సవం సందర్భంగా విద్యార్థినులను క్షేత్రస్థాయి పర్యటనకు తీసుకెళ్లారు. కరీంనగర్ జిల్లా కేంద్రంలోని లోయర్ మేనేర్ డ్యాం, డీర్ పార్కు, ఎలగందుల ఖిలాలో పర్యటించారు. ఈ సందర్భంగా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ విద్యార్థులకు చారిత్రక కట్టడాలు, నీటి వనరుల సంరక్షణ వినియోగంపై విద్యార్థులకు అవగాహన కల్పించామన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు దుర్శేటి లక్ష్మీనారాయణ, దాసరి సుజాత, విద్యార్థులు పాల్గొన్నారు.

అంతర్జాతీయ బాలికా దినోత్సవం


పాల్గొన్న అధ్యాపకులు, విద్యార్థులు

వేములవాడరూరల్: వేములవాడ పరిధి శాత్రాజుపల్లి రోడ్డులోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాలలో శనివారం అంతర్జాతీయ బాలికా దినోత్సవాన్ని ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. బాలికల హక్కులు, రక్షణ, సాధికారతపై పలువురు వివరించారు. బాలికలు తమ ప్రతిభను వెలికితీయడంలో ధైర్యంగా ముందుకు సాగాలన్నారు. కార్యక్రమంలో లీగల్ అడ్వయిజర్ అంజయ్య, సఖి టీఎం అడ్మిన్ మమత రాణి, చైల్డ్ హెల్ప్‌లైన్ కోఆర్డినేటర్ జి.స్రవంతి, ప్రిన్సిపాల్ లావణ్య, సుమలత, స్వప్న, రజిని, విద్యార్థులు,అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

ఫేక్ కాల్స్ నమ్మొద్దు

- డీఎంహెచ్‌వో రజిత

సిరిసిల్లటౌన్: జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ కార్యాలయంలో ఉద్యోగాలు ఇస్తామని ఫేక్ కాల్స్ రెండు రోజులుగా వస్తున్నాయని, వాటిని నమ్మొద్దని డీఎంహెచ్‌వో రజిత తెలిపారు. జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ కార్యాలయం నుంచి ఎలాంటి ఉద్యోగ ప్రకటన ఇవ్వలేదని స్పష్టం చేశారు. ఉద్యోగ నియామకాల సమాచారాన్ని వెబ్‌సైట్ లేదా పత్రికా ప్రకటన ద్వారా తెలియజేస్తామని పేర్కొన్నారు. ఇలాంటి ఫేక్ కాల్స్ వచ్చిన వెంటనే సమీపంలోని పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని కోరారు.

ఇసుకను అక్రమంగా తరలిస్తే చర్యలు

గంభీరావుపేట: ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుకను అక్రమంగా తరలిస్తున్న ట్రాక్టర్‌ను పట్టుకొని సీజ్ చేసినట్లు ఎస్సై కే రాహుల్ రెడ్డి తెలిపారు. ట్రాక్టర్ డ్రైవర్ బొడ్డు మధును అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు చెప్పారు. సిద్దిపేట జిల్లాకు చెందిన వ్యక్తి ట్రాలీ ఆటోలో అనుమతి లేకుండా ఇసుకను తరలించగా కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు పేర్కొన్నారు. ఎవరైనా అనుమతి లేకుండా ఇసుక తరలిస్తే వారిపై కేసు నమోదు చేసి చర్యలు తీసుకుంటామని ఎస్సై హెచ్చరించారు.

టెక్స్‌టైల్ పార్క్‌లో అగ్ని ప్రమాదం

తంగళ్లపల్లి: మండలంలోని టెక్స్‌టైల్ పార్క్‌లో షార్ట్ సర్క్యూట్‌తో మరమగ్గం కాలిపోయిన ఘటన శనివారం జరిగింది. మరమగ్గాల కార్మికులు తెలిపిన వివరాల ప్రకారం... టెక్స్‌టైల్ పార్కులోని కల్యాణ సుభాష్ కార్ఖానాలో మరమగ్గం నడుస్తూ ఉండగానే ఒక్కసారిగా షార్ట్ సర్క్యూట్ జరిగింది. ఓ మరమగ్గం సగం వరకూ కాలిపోయింది. సుమారు రూ.లక్ష వరకు నష్టం జరిగినట్లు తెలిపారు.

వదినపై మరిది దాడి

చందుర్తి: పిల్లలు చెప్పితే వినడం లేదని తిట్టుకుంటున్న వదిన మాటలు విన్న మరిది తననే తిట్టుతుందన్న అపోహతో దాడి చేసిన సంఘటన చందుర్తి మండలం తిమ్మాపూర్‌లో శనివారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాలు. గ్రామానికి చెందిన కోట అనిల్ తన వదినపై పైపుతో దాడికి దిగాడు. దెబ్బలకు తాళలేక ఇంట్లో నుంచి బయటకు రావడంతో గ్రామస్తులు అడ్డుకున్నారు. వెంటనే సదరు మహిళ పోలీసులను ఆశ్రయించింది. బాధితురాలి ఫిర్యాదుతో అనిల్‌పై కేసు నమోదు చేసి, అదుపులోకి తీసుకున్నట్లు పోలీసులు తెలిపారు. అనిల్ గతంలో ఓ యువకుడిని చంపుతానని బెదిరించిన ఘటనలో కేసు నమోదైనట్లు తెలిసింది.

సాయిమణి వర్మకు సన్మానం



సిరిసిల్లటౌన్: మై ఇండియా సర్వీస్ స్కీమ్ 2022–23అవార్డు గ్రహీత వంగపల్లి సాయిమణివర్మను జిల్లా కుమ్మరి సంఘం ఘనంగా సత్కరించింది. శనివారం పట్టణంలో జరిగిన కార్యక్రమంలో జిల్లా కుమ్మరిసంఘం అధ్యక్షుడు రాధారపు శంకర్ మాట్లాడుతూ..వంగపల్లి మణిశర్మ చేసిన సేవలను కొనియాడారు. నేషనల్ సర్వీస్ స్కీం వలంటీర్‌గా ఉత్తమ సేవలందించి జాతీయస్థాయిలో అవార్డును రాష్ట్రపతి చేతులమీదుగా అందుకున్నారన్నారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి ఇల్లెందుల వెంకటేశం, నాయకులు రాచర్ల వెంకన్న, సిరికొండ శ్రీనివాస్, నెళ్లుట్ల నరేశ్, వాసరవేణి పర్శరాములు, వంగపల్లి పర్శరాములు, నాయకులు పాల్గొన్నారు.

ముస్తాబాద్: ముస్తాబాద్‌కు చెందిన సుంచు మల్లయ్య, సునంద దంపతుల కుమారుడు జితేందర్ టీజీపీఎస్సీ గ్రూప్2లో రాష్ట్రస్థాయిలో ప్రథమ ర్యాంకు సాధించగా సెస్ డైరెక్టర్ సందుపట్ల అంజిరెడ్డి, తదితరులు ఘనంగా సన్మానించారు. జితేందర్ తోపాటు తల్లిదండ్రులను సత్కరించారు. బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సురేందర్‌రావు, పట్టణాధ్యక్షుడు ఎద్దండి నర్సింహరెడ్డి, మల్లేశ్, మెంగని మనోహర్, తదితరులు పాల్గొన్నారు.

పరామర్శ
గంభీరావుపేట: ఎల్లారెడ్డిపేట మండలం హరిదాస్‌నగర్‌కు చెందిన కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి వంగ మల్లారెడ్డిని శనివారం సిరిసిల్ల నియోజకవర్గం ఇన్‌చార్జి కేకే మహేందర్‌రెడ్డి పరామర్శించారు. ఇటీవల మల్లారెడ్డి తీవ్ర అస్వస్థతకు గురికాగా చికిత్స పొందుతూ ఇంటికి చేరాడు. కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి కేకే మహేందర్ రెడ్డి ఆయనను పరామర్శించారు. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దొమ్మాటి నర్సయ్య, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సద్ది లక్ష్మారెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రామ్ రెడ్డి, నాయకులు తదితరులున్నారు.

రిజర్వేషన్ల ఖరారు తర్వాతే ఎన్నికలు జరపాలి


మాట్లాడుతున్న రవిగౌడ్

సిరిసిల్లటౌన్: బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ప్రకటించిన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్లాలని రాష్ట్ర బీసీ నాయకుడు కంచర్ల రవి గౌడ్ డిమాండ్ చేశారు. శనివారం జిల్లా కేంద్రంలోని తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. హైకోర్టు స్టేతో ప్రభుత్వం బాధ్యతను బీఆర్ఎస్‌పై నెట్టి తప్పించుకునే ప్రయత్నం చేస్తోందని విమర్శించారు. కాంగ్రెస్, బీజేపీలు బీసీలను మోసం చేస్తున్నాయన్నారు. బీసీల రిజర్వేషన్‌పై పూర్తిస్థాయిలో మద్దతు ఇచ్చిన పార్టీ బీఆర్ఎస్ మాత్రమేనన్నారు. సమావేశంలో నాయకులు మట్టి శ్రీనివాస్, కోడం వెంకటేశం, శివరాం, కాసర్ల శ్రీనివాస్, మొగిలి, పరుశరాములు, సంతోష్ కర్రే గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

'జస్టిస్ గవాయ్‌పై దాడి సరికాదు'


ఇల్లంతకుంట : మాట్లాడుతున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

ఇల్లంతకుంట: సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ గవాయ్‌పై దాడి సరికాదని జిల్లా ఎమ్మార్పీఎస్ కో కన్వీనర్ సావనపల్లి రాకేష్ అన్నారు. మండలకేంద్రంలో శనివారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. దాడిపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలన్నారు. జస్టిస్‌పై దాడిని నిరసిస్తూ ఈనెల 13న కలెక్టర్ కార్యాలయం ఎదుట నల్ల జెండాలతో నిరసన తెలుపుతామని, ఎమ్మార్పీఎస్ నాయకులు కార్యకర్తలు పెద్దఎత్తున హాజరుకావాలన్నారు. ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు మంద రాజు, ఎంఎస్పీ జిల్లా అధికార ప్రతినిధి గుండ్రేటి రాజు, సావనపల్లి శంకర్, కాస్పాక శంకర్, ప్రభాకర్, రమేశ్, రాములు, తదితరులు పాల్గొన్నారు.

గంభీరావుపేట: సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి గవాయ్‌పై జరిగిన దాడిని నిరసిస్తూ జాతీయ మాలల హక్కుల వేదిక ఆధ్వర్యంలో శనివారం గంభీరావుపేట బంద్ నిర్వహించారు. దుకాణదారులు, వ్యాపారులు, కార్మికులు స్వచ్ఛందంగా బందులో పాల్గొన్నారు. దళిత ప్రధాన న్యాయమూర్తిపై దాడి చేయడం హేయమైన చర్య అన్నారు. వేదిక జిల్లా అధ్యక్షుడు దోసల చంద్రం, కోకన్వీనర్ ఎగదండి స్వామి, మల్యాల రాజేశ్వర్, ఏడ బోయిన రాజు, జిల్లా అధికార ప్రతినిధి పిట్ల రఘు, అధ్యక్షులు లక్కం బాబు, గన్నె నాగరాజు, బార ధనరాజ్, టేకు మల్ల చక్రధర్, తోడేటి సుదర్శన్ నల్ల శ్రీధర్, కడారి సందీప్, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

అనుబంధ ఆలయాలపై నిర్లక్ష్యం


కేదారేశ్వరస్వామి ఆలయ గోపురంపై పెరిగిన మొక్కలు

వేములవాడ రూరల్: దక్షిణకాశీగా పేరుగాంచిన వేములవాడ శ్రీరాజరాజేశ్వరస్వామి ఆలయానికి ఏళ్ల చరిత్ర ఉంది. అలాంటి ఆలయానికి అనుబంధ ఆలయాలుగా ఉన్న కొన్ని ఆలయాలపై అధికారులు నిర్లక్ష్యం వ్యవహరిస్తున్నారన్న ఆరోపణలు న్నాయి. పట్టణంలో ఉన్న కేదారేశ్వరస్వామి ఉప్పుగడ్డ జోడాంజనేయస్వామితో పాటు నాంపల్లి లక్ష్మీనరసింహస్వామి, కోనరావుపేట మండలంలోని మామిడిపల్లి శ్రీసీతారామచంద్రస్వామి ఆలయాలు వేములవాడ ఆలయ అనుబంధంగా కొనసాగుతున్నాయి. కానీ కొన్ని ఆలయాలపై అధికా రుల నిర్లక్ష్యంతో అక్కడ పూజలు, ఆలయ గోపురాలపై దృష్టిసారించడం లేదు. ఉప్పుగడ్డ ఆంజనేయస్వామి ఆలయంలో రోజూ పూజలు నిర్వహించే పూజారి స్వామివారికి ప్రత్యేకంగా అలంకరణ లేకుండానే, పాత పూలను తొలగించకుండానే నామమాత్రంగా పూజలు చేసి వెళ్తున్నట్లు భక్తులు వాపోతున్నారు. ఈ విషయంపై సంబంధిత అనుబంధ ఆలయాల ఇన్‌చార్జికి కూడా తెలిపినా పట్టించుకోవడం లేదని భక్తులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు పట్టణంలో ఉన్న ప్రధాన అనుబంధ ఆలయాలపై ప్రత్యేక దృష్టిసారించాలని భక్తులు కోరుతున్నారు.

ఆర్థికసాయం అందజేత


ఆర్థికసాయం అందజేస్తున్న నాయకులు

గంభీరావుపేట: ఎల్లారెడ్డిపేట మండల కేంద్రానికి చెందిన ఇసాక్ విద్యుత్ షాక్ తగిలి తీవ్రగాయాలయ్యాయి. అదే గ్రామానికి చెందిన వంగ నారాయణరెడ్డి కుమారుడు వంగ వెంకట్ రెడ్డి రూ. లక్ష నగదును ఇసాక్ భార్యకు బీఆర్‌ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య సమక్షంలో అందజేశారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ
సిరిసిల్ల అర్బన్: సీఎం సహాయనిధి నిరుపేదలకు వరమని కాంగ్రెస్ పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి గంభీరావుపేట ప్రశాంత్‌గౌడ్ అన్నారు. శనివారం పట్టణ పరిధిలోని పెద్దూరు బాబాజీ కాలనీకి చెందిన పలువురికి మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు.

బోయినపల్లి: తడగొండకు చెందిన పలువురికి మంజూరైన సీఎమ్మార్ఎఫ్ చెక్కులను కాంగ్రెస్ నాయకులు పంపిణీ చేశారు. మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్, ఏఎంసీ డైరెక్టర్ రాజశేఖర్‌రెడ్డి, నాయకులు ఉన్నారు.

సన్మానం


శ్రీవాణిని సన్మానిస్తున్న బీజేపీ నాయకులు

చందుర్తి : ఇటీవల గ్రూపు-2లో సహకార సంస్థలో ఉద్యోగం సాధించిన చందుర్తి మండలకేంద్రానికి చెందిన రాజూరి శ్రీవాణిని బీజేపీ జిల్లా కౌన్సిల్ మెంబర్ పోంచెట్టి రాకేశ్ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మార్త రాజు, గుగ్గిళ్ల సాగర్, బత్తుల వంశీ, వెంగళ వెంకటేష్, మేడిశెట్టి శ్రీహరి, చిలుక రాములు తదితరులు పాల్గొన్నారు.